# జాబాల్యుపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

జాబాల్యుపనిషత్తు సామవేదంలోనిది. ఈ ఉపనిషత్తుని మహర్షి జాబాలి దర్శించాడు కనుక దీనికి జాబాల్యుపనిషత్తను పేరు స్థిరపడింది. తల్లిని మెప్పించగల మహాజ్ఞాని జాబాలిమహర్షి. కనుకనే అతనిపేరు జాబాలి అయినా పేరుకు ముందు తల్లిపేరును చేర్చి లోకమంతా అతనిని “సత్యకామజాబాలి” అని పిలిచింది. తల్లి జబాల. జబాల కుమారుడు జాబాలి అయినాడు. గురువు హరిద్రుమగౌతముడు. గురువుగారి ఆదేశానుసారం నాలుగువందల గోవులను మేపడానికి అడవికి తీసుకుని వెళ్ళి, అవి అక్కడే మేస్తూ, సంతానోత్పత్తి చేస్తూ వాటి సంఖ్యను వెయ్యికి పెంచే దాకా ప్రకృతి, ప్రపంచం తెలియనంతగా సత్యకాముడు తపోనిష్ఠను కొనసాగిస్తూనే ఉండగా, వాయుదేవత, అగ్నిదేవతలు అతని తపోదీక్షకు అబ్బురపడి ప్రత్యక్షమై నాయనా! నీ గోవుల సంఖ్య వెయ్యికి చేరినది. నీవు గుర్వాజ్ఞను నెరవేర్చినట్టే. ఇక ఆశ్రమానికి బయలుదేరు అని అతనికి జ్ఞానోపదేశం చేసి పంపుతారు. ఆవిధంగా సత్యకాముడు పేరుకి తగినట్టుగా తన సత్యనిష్ఠతో ఇటు గురువుని, అటు దేవతలనూ మెప్పించిన ధీశాలి. ఇతని ప్రస్తావన ఛాందోగ్యం వంటి మిగిలిన ఉపనిషత్తులలోను, పురాణేతిహాసాలలోనూ కనిపిస్తుంది. రామాయణంలో ఇతని పాత్ర రామచంద్రుని ఆస్తిక్యధోరణిని మెరుగుపరిచేదిగా కనపడుతుంది. రాముడు వనవాసానికి బయలుదేరిన కొంతకాలానికే తండ్రి దశరధుడు స్వర్గస్థుడైన విషయం తెలిసి అతనికి చేయవలసిన పితృకార్యములను నిర్వహించడానికి సిద్ధపడుతూండగా జాబాలిమహర్షి నాస్తికచ్ఛాయలు కలిగిన మాటలతో “ఇటువంటి కార్యముల వలన ఎటువంటి

ప్రయోజనం లేదు రామా, మనుషులు బ్రతికి ఉండగా సరిగా చూసుకుంటే చాలు, పోయిన తరువాత ఈ పిండప్రదానాలు, తిలతర్పణాలు అనవసరం" అంటూ రాముని ఆ విధులనుండి వారించబోతాడు. అప్పుడు రాముడు తీవ్రంగా స్పందిస్తూ మీరే ఇటువంటి వైదికకర్మలను తిరస్కరిస్తే ఎలా? నా వంటి చక్రవర్తుల వంశంలో పుట్టినవారు వీటిని ఆచరించకుండా వదిలేస్తే మిగిలిన వారంతా ధర్మాన్ని విడిచి లోకమంతా అంధకారమయమైపోతుంది కదా, కాబట్టి మీరు ఎన్ని చెప్పినా నేను నా ధర్మాన్ని వదలనంటూ పితృకార్యములను నెరవేరుస్తాడు తమ్ముడితో కలిసి. అపుడు జాబాలి రాముని ధర్మనిష్ఠకు మిక్కిలి సంతోషించి మరింతగా ప్రోత్సహించినట్టు రామాయణం తెలుపుతుంది. ఇది సత్యకామ జాబాలి సంగ్రహచరిత్ర.

### జాబాల్యుపనిషత్తు – దాని స్వరూపము

సామవేదాంతర్గతమైనటువంటి ఈ జాబాల్యుపనిషత్తు ఋషి జాబాలి పేరుతో ఉన్నా ఇందుగల విషయము జాబాలిమహర్షికి సంబంధించిన జీవితచరిత్ర మాత్రం కాదు. ఆయన చేత ఉపదేశించబడినది మాత్రమే. ఉపనిషత్తులలో ఉన్న విషయాన్ని బట్టికానీ, దేవతను బట్టికానీ, దానిని దర్శించిన ఋషినిబట్టికానీ ఆయా ఉపనిషత్తుల నామధేయం నిర్దేశింపబడటం జరుగుతుంది. ఉదాహరణకు "సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్తు". దీనిలో సౌభాగ్యలక్ష్మ్యుపాసన ఉపదేశించబడింది. కనుక ఈ ఉపనిషత్తు ఆ దేవత పేరుతోనే వ్యవహరించబడుతోంది. ప్రకృత జాబాల్యుపనిషత్తు ఉపదేష్టపేరుతోనే పిలువబడుతున్నది. అలాగే కొన్ని ఉపనిషత్తులు ఆ ఉపనిషత్తులు ఏ వేదశాఖలో ఉన్నాయో ఆ వేదశాఖ పేరుతో ప్రసిద్ధిని పొందుతున్నాయి. తైత్తిరియోపనిషత్తు, కృష్ణయజుర్వేదం తైత్తిరీయ శాఖకు చెందినది కాబట్టి అదే పేరును దీనికి పెట్టడం జరిగింది. ఇక ఈ జాబాల్యుపనిషత్తు యొక్క స్వరూపం విషయానికి వస్తే, ఇది శ్లోకరూపంలోనూ, ఋక్కుల రూపంలోనూ కాక గద్యరూపంలో సాగుతోంది. ఇది కూడా బహ్వృచోపనిషత్తువలె ప్రస్వకాయం కలిగినది.

## జాబాల్యుపనిషత్తులోని విషయము

ఈ జాబాల్యుపనిషత్తులోని విషయమేమనగా అధర్వణవేద ప్రచారకుడై పైప్పలాదుడనే మహర్షి పరతత్వాన్ని, దానికి సంబంధించిన రహస్యాలను తెలియజేయమని మహర్షి జాబాలిని కోరగా, ఆయన పరతత్వవివరణను అందిస్తాడు. ఇదంతా ప్రశ్నోత్తర రూపంలో జరుగుతుంది. జీవుడెవరు ? పశువు ఏది ? ఈశ్వరుడెవరు ? పశుపతి ఎవరు ? మొదలైనవి ప్రశ్నలు కాగా, తానే ఈ విశ్వమంతా వ్యాపించి, నడిపించి, చివరికి తనలో లయం చేసుకునే తత్వం పరతత్వం, సంసారంలో జీవించేవాడు జీవుడు, వాడే పరాధీనుడై యజమాని ఆజ్ఞకు లోబడి ప్రవర్తించేవాడు కాబట్టి పశువు, వాడిని నడిపించే యజమాని సర్వజ్ఞుడైనవాడు ఈశుడు. ఆయనే పశుపతి, మొదలైనవి సమాధానములు.

## పుండ్రధారణం – మోక్షోపాయము

లోకంలో చాలామంది వ్యక్తులు తరతమభేదం లేకుండా చిన్నాపెద్దా స్త్రీపురుషులంతా నుదుట పుండ్రాన్ని ధరించడం చూస్తున్నాము. అలా మనుషులు ఫాలభాగంలో పుండ్రాన్ని ధరించడానికి ప్రమాణం ఈ ఉపనిషత్తని చెప్పవచ్చు. పైప్పలాదుడు జాబాలిని "కేనోపాయేన తత్త్వజ్ఞానం జాయతే" తత్వజ్ఞానము లభించడానికి ఉపాయమేది ? అని అడిగినపుడు జాబాలి "విభూతిధారణాదేవ" విభూతిని ధరించడం వల్లనే అని బదులిస్తాడు. అలా నుదుట ధరించబడే మూడు రేఖలు అ–ఉ–మ ల కలయికైన ఓంకారానికి, మూడు అగ్నులకు, మూడు లోకాలకు, మూడు కాలాలకు, ముగ్గురు ఆదిదేవులకు, మూడు గుణాలకు, మూడు శక్తులకూ నిదర్శనాలు. కనుక మంత్రపూతమైన పుండ్రాన్ని ధరించినవారు. సకలపాతకాల నుండి పునీతులై, శుద్ధులై జన్మచక్రం నుండి బైటబడి, తిరుగులేని మోక్షాన్ని పొందుతారని జాబాలిద్వారా తెలుపుతోందీ ఉపనిషత్తు.

## ఉపసంహారం

జన్మను పొందిన జీవులు పాపపంకిలం నుండి బైటబడి తరించడానికి వైదికవాఙ్మయమందు అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో కఠినమైనవీ, సులభమైనవీ ఉంటాయి. రెంటిలోనూ సులభపద్ధతిని ఉపదేశిస్తోంది జాబాల్యుపనిషత్తు. త్రికరణ శుద్ధిగా వేదగమ్యమైన దైవాన్ని విశ్వసించి సమంత్రకంగా నుదుట బొట్టు పెట్టుకున్నంత మాత్రామునే మోక్షం లభించడమంటే అరచేతిలో వైకుంఠాన్ని చూపడమే. చేతిలో భస్మాన్ని తీసుకుని అరచేతిలో మంత్రపూతమైన జలంతో కలిపి ధరించడమంటే, అందుచేతనే బంధవిముక్తి అంటే మరి అంతకంటే సులభోపాయం లోకంలో తేలికైన పని ఏముంటుంది. కాబట్టి నుదుట భస్మము / పుండ్రముల విలువను నేటి పిల్లలకు, తెలియజేసి జన్మను సార్థకం చేసుకోమని ఈ ఉపనిషదుపదేశం ద్వారా మనమంతా తెలియజేయాలి.

స్వస్తి

# జాబాల్యుపనిషత్

శ్లో. జాబాల్యుపనిషద్వేద్యపదతత్త్వస్వరూపకం ।
పారమైశ్వర్యవిభవం రామచంద్రపదం భజే ॥

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః
శ్రోత్రమథో బలమింద్రియాణి చ ॥ సర్వాణి సర్వం
బ్రహ్మోపనిషదం మాహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా
బ్రహ్మ నిరాకరోదనిరాకరణమస్త్వనిరాకరణం మేస్తు
తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ జాబాల్యుపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం**

అథ హైనం భగవంతం జాబాలిం పైప్పలాదిః పప్రచ్ఛ భగవన్మే బ్రూహి పరమతత్త్వరహస్యం । కిం తత్త్వం కో జీవః కః పశుః క ఈశః కో మోక్షోపాయ ఇతి । స తం హోవాచ సాధు పృష్టం సర్వం నివేదయామి యథాజ్ఞాతమితి । పునః స తమువాచ కుతస్త్వయా జ్ఞాతమితి । పునః స తమువాచ షడాననాదితి । పునః స తమువాచ తేనాథ కుతో జ్ఞాతమితి । పునః స తమువాచ తేనేశానాదితి । పునః స తమువాచ కథం తస్మాత్తేన జ్ఞాతమితి । పునః స తమువాచ తదుపాసనాదితి । పునః స తమువాచ భగవన్కృపయా మే సరహస్యం సర్వం నివేదయేతి । స తేన పృష్టః సర్వం నివేదయామాస తత్త్వమ్ । పశుపతిరహంకారావిష్టః సంసారీ జీవః స ఏవ పశుః । సర్వజ్ఞః పంచకృత్యసంపన్నః సర్వేశ్వర

ఈశః పశుపతిః । కే పశవ  ఇతి పునః స తమువాచ జీవాః
పశవ ఉక్తాః । తత్పతిత్వాత్పశుపతిః । స పునస్తం హోవాచ కథం
జీవాః పశవ ఇతి । కథం తత్పతిరితి । స తమువాచ యథా తృణాశినో
వివేకహీనాః పరప్రేష్యాః కృష్యాదికర్మసు నియుక్తాః సకలదుఃఖసహాః
స్వస్వామిబధ్యమానా గవాదయః పశవః । యథా తత్స్వామిన ఇవ
సర్వజ్ఞ ఈశః పశుపతిః । తజ్జ్ఞానం కేనోపాయేన జాయతే । పునః
స తమువాచ విభూతిధారణాదేవ । తత్ప్రకారః కథమితి । కుత్రకుత్ర
ధార్యం । పునః స తమువాచ సద్యోజాతాదిపంచబ్రహ్మమంత్రైర్భస్మ
సంగృహ్యాగ్నిరితి భస్మేత్యనేనాభిమంత్ర్య మానస్తోక ఇతి సముద్ధృత్య జలేన
సంసృజ్య, త్ర్యాయుషమితి శిరోలలాటవక్షఃస్కంధేష్వితి
తిసృభిస్త్ర్యాయుషైస్త్ర్యంబకైస్తిస్రో రేఖాః ప్రకుర్వీత । వ్రతమేతచ్ఛాంభవం
సర్వేషు వేదేషు వేదవాదిభిరుక్తం భవతి । తత్సమాచరేన్ముముక్షుర్న
పునర్భవాయ । అథ సనత్కుమారః ప్రమాణం పృచ్ఛతి । త్రిపుండ్రధారణస్య
త్రిధా రేఖా ఆలలాటాదాచక్షుషోరాభ్రువోర్మధ్యతశ్చ । యాస్య ప్రథమా
రేఖా సా గార్హపత్యశ్చాకారో రజో భూర్లోకః స్వాత్మా క్రియాశక్తిః, ఋగ్వేదః
ప్రాతఃసవనం ప్రజాపతిర్దేవో దేవతేతి । యాస్య ద్వితీయా రేఖా సా
దక్షిణాగ్నిరుకారః సత్వమంతరిక్షమంతరాత్మా చేచ్ఛాశక్తిర్యజుర్వేదో
మాధ్యందినసవనం విష్ణుర్దేవో దేవతేతి । యాస్య తృతీయా రేఖా
సాహవనీయో మకారస్తమో ద్యౌర్లోకః పరమాత్మా జ్ఞానశక్తిః
సామవేదస్తృతీయసవనం మహాదేవో దేవతేతి త్రిపుండ్రం భస్మనా కరోతి ।
యో విద్వాన్బ్రహ్మచారీ గృహీ వానప్రస్థో యతిర్వా స
మహాపాతకోపపాతకేభ్యః పూతో భవతి । స సర్వాన్దేవాంధ్యాతో భవతి ।
స సర్వేషు తీర్థేషు స్నాతో భవతి । స సకలరుద్రమంత్రజాపీ భవతి ।

న స పునరావర్తతే న స పునరావర్తతే ॥  ఇతి ।
ఓం సత్యమిత్యుపనిషత్ ॥ హరిః ఓం తత్సత్

**ఓం ఆప్యాయంత్వితి శాంతిః**

ఓం ఆప్యాయంతు మామాంగాని వాక్ప్రాణశ్చక్షుః
శ్రోత్రమథో బలమింద్రియాణి చ ॥ సర్వాణి సర్వం
బ్రహ్మోపనిషదం మాహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా
బ్రహ్మ నిరాకరోదనిరాకరణమస్త్వనిరాకరణం మేస్తు
తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతి శ్శాంతిః శ్శాంతిః**

**ఇతి శ్రీజాబాల్యుపనిషత్సమాప్తః**